## గ్రామాల్లో ఎంపిడిఓ విస్తృత పర్యటన

**ఆమనగల్లు, జూలై02, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మేడిగడ్డ, పోలెపల్లి గ్రామాల్లో బుధవారం స్థానిక ఎంపీడీఓ కుసుమ మాధురి విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో హరితహారం కొరకు జరుగుతున్న గుంతల తవ్వకాల పనులు పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. అలాగే పంచాయతీల ఆధ్వర్యంలోని నర్సరీలను పరిశీలించి తగు సలహాలు, సూచనలను నిర్వాహకులకు అందజేశారు. గుంతల కొలతలు వ్యత్యాసం లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా తీస్తే వాటికి కూలీ రేట్లు గిట్టుబాటు అయ్యే దానిపై కూలీలకు అవగాహన కల్పించారు. ఈవర్షాకాల సీజన్‌లో నిర్వహించే హరితహారం పథకంకు కావలసిన కార్యాచరణను సిద్దం చేసుకోవాలని ఆమె కార్యదర్శులకు సూచించారు. అనంతరం పోలెపల్లి గ్రామంలోని పంచాయతీ రికార్డులు పరిశీలించారు. దాంతోపాటు ఆమనగల్లు పట్టణంలోని ఐకేపీ ఎంఎంఎస్ భవనంలో తయారు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అందజేసే యూనిఫారాల తయారీని ఆమె పరిశీలించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివి

**-మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**-మేడ్చల్ మండల పరిషత్ సమావేశం, సభ్యుల వీడ్కోలు మహోత్సవం**



మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలను సన్మానించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జులై 3. ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు పాటుపడిన ప్రజా ప్రతినిధుల సేవలు మరువలేనివని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అదే విదంగా ఎంపిటిసి సభ్యుల పదవీ కాలం ముగియడంతో కార్యక్రమ అనంతరం కార్యాలయంలో సభ్యుల వీడ్కోలు సన్మాన మహోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, ఎంపిటిసి సభ్యులు, కో ఆప్షన్ సభ్యులను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమ అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా కష్టపడి పని చేసి గ్రామాల అభివృద్ధికి ఎంపిటిసిల ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రజా ప్రతినిధులుగా లేకున్నా ప్రజల కష్టాలు తెలిసిన సేవకులుగా ఇక ముందు కూడ ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు అనూప శ్రీకాంత్‌రెడ్డి, ప్రకాష్, కుమార్ యాదవ్, రఘు, అంకిత రవి, కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా, సింగిల్ విండో చైర్మన్లు రణదీప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ఎంపిడిఓ వసంత లక్ష్మీ, ఎంపిఓ వినూత్న, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు భాస్కర్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, సంజీవరావు, సత్యనారాయణ, సుశాంత్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో అధికారులదే హవా!

**-ఫిర్యాదులకు నోరెస్పాన్స్ -ఉన్నతాధికారులకు చేరకుండా అడ్డగింత -యూనియన్లు లేక కార్మికులు అయోమయం**




**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆర్టీసీలో ఒకప్పుడు యూనియన్ నాయకుల పోరాటాలకు అధికారులు దిగివచ్చి సమస్యలు పరిష్కరించేవారు. యాజమాన్యం చర్చల ద్వారా యూనియన్ నేతలతో రాజీ కుదుర్చుకునేవారు. డిపోస్థాయి అధికారుల వేధింపులు, కార్మికుల పనివేళలు, మహిళా సిబ్బంది వెతలు, అదనపు పనివేళలు, ఆరోగ్యం, బీమా, బస్సుల కండీషన్ తదితర అంశాలపై యూనియన్ నాయకులు డిమాండ్‌ల ద్వారా సాధించారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికులు ముందు వరసలో ఉన్నారు. కానీ గడచిన ఏడెనిమిదేళ్లుగా పరిస్థితి తారుమారైంది. కేసీఆర్ సర్కార్ హయాంలో ఆర్టీసీలో యూనియన్లకు మంగళం పాడారు. కార్మికులు హక్కులు కోల్పోతున్నారు. అధికారుల ఒంటెద్దు పోకడలను భరించలేక ఎంతోమంది కార్మికులు తనువులు చాలించారు. పని ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారు. కానీ ఇవన్నీ సాధారణ మరణాలుగా చిత్రీకరించి అధికారులు చేతులు దులుపుకొన్నారనే ఆరోపణలు వచ్చాయి. ప్రతి డిపోలో చాలామంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. కానీ బాధిత కుటుంబాల పక్షాన నిలిచేందుకు యూనియన్లు లేక ఒంటరివారుగా నిలిచిపోతున్నారు. కనీసం తమ డ్యూటీ వేళలు, సెలవులపైనా అధికారులను ప్రశ్నించలేని దుస్థితిలో చాలామంది కార్మికులు కొట్టు మిట్టాడుతున్నారు. అధికారులకు డబ్బాకొట్టే వారికి మాత్రం డ్యూటీలు ఇవ్వకుండా సొంత పనులకు వాడుకుంటున్న దాఖలాలూ ఉన్నాయి. కానీ డిపోస్థాయి అధికారుల మాటలే చెల్లుబాటు కావడంతో ఉన్నతాధికారులు కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కొద్ది రోజుల క్రితం ఆర్టీసీలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినా ప్రయోజనం కనిపించడం లేదు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి డిపోలో కార్మికులు తమ సమస్యలను ఆన్‌లైన్ ద్వారా యాజమాన్యానికి విన్నవించే అవకాశం కల్పించారు. కానీ ఇక్కడ డిపోస్థాయిలో ఫిర్యాదులను ఉన్నతస్థాయికి చేరకుండానే డిలీట్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకు సంబంధించిన రంగారెడ్డి రీజయిన్‌లో ఓ డిపోలో పని చేస్తున్న కార్మికుల వద్ద తగిన ఆధారాలు ఉన్నాయి. ఈ వ్యవహారం ఉన్నతాధికారులకు తెలియకుండా కిందిస్థాయిలో పలువురు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రీయిజన్‌లో కొంతకాలంగా అధికారుల వేధింపులు ఎక్కువైనాయని విమర్శలు వచ్చాయి. వ్యవహారం స్థానిక ఎమ్మెల్యేల వద్దకూ వెళ్లడంతో ఇద్దరు డిపోమేనేజర్లకు మొట్టికాయలు పడ్డాయి. మహిళా కార్మికులు అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయాల్సి వస్తోందని ఎమ్మెల్యేల మొందు వాపోయారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురావడంతో అవాక్కయ్యారు. అర్ధరాత్రి ఒంటి గంటల వరకు డ్యూటీ చేస్తే మహిళా కార్మికులకు రక్షణ ఎక్కడుటుందని పలువురు ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఒకే డిపోలో పని చేస్తున్న అధికారులకు స్థానచలనం కల్పించడమే కాకుండా కార్మికుల పట్ల అనుసరిస్తున్న తీరుపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కార్మికులకు సెలవులు మంజూరు చేయడంలో కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో మూడు రోజులు సెలవుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ఒకరోజు మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఒకానొక దశలో ఆన్‌లైన్‌లో సెలవు దొరకని పరిస్థితి కూడా నెలకొంటుందని కార్మికులు వాపోతున్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితిలో డ్యూటలకు రాకుంటే ఛార్జ్‌షీట్ ఇచ్చి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండి పడుతున్నారు. విచారణ పేరిట వేధింపులకు పాల్పడుతున్నారు. ఇదేమిటని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వండా అధికారులు బయటకు పంపించేస్తున్నారు. పైగా వారి వేతనాలలో కోతలు విధిస్తున్నారు. నిత్యం ఏదో ఒక కార్మికునికి ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందోని వాపోతున్నారు. గతంలో మాదిరిగా తమకు యూనియన్లు ఉంటే కార్మికులకు న్యాయం జరుగుతుందని అంటున్నారు. స్వేచ్ఛను కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి ఆర్టీసీలో యూనియన్లకు మళ్లీ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారులకు రాజకీయ అండదండ!**

రీయిజన్‌లో పనిచేస్తున్న పలువురు డిపో అధికారులకు రాజకీయ అండదండలు ఉన్నట్లు తెలుస్తున్నది. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేయాలంటూ కార్మికులకు ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఈ డిపో అధికా రుల గురించి పలువురు కార్మికులు ఎమ్మెల్యేల దృష్టికి తెచ్చారు. అ యితే, సదరు అధికారులు గతంలో పనిచేసిన చోట ప్రస్తుత ఎమ్మె ల్యేలు తమకు చాలా దగ్గరి వారంటూ చెప్పుకొస్తున్నారు. పైగా ఆ జిల్లా ఎమ్మెల్యేల ద్వారా ఈ జిల్లా ముఖ్యనేతలకు ఫోన్‌లు చేయిం చుకుంటున్నట్లు తెలిసింది. ఫలితంగా తమ హక్కుల సాధన కోసం డిపో అధికారులను ఎదిరించాలంటే కార్మికులు వెనకంజ వేస్తున్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



లూప్‌లైన్ వైర్లను చూపిస్తున్న రైతు

**షాబాద్, జూలై 3, ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఉబ్బగుంట గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో రెండు పాడి గేదెల రైతు మోత్కుల సాయన్న కుటుంబాన్ని బుధవారం సంఘం సభ్యులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాడిపశువులపై జీవనాధారంగా ఉన్న సాయన్న కుటుంబం పశువుల మృతి చెందడంతో ఉపాధి కోల్పోయి వీదిన పడిందని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట యమపాశంగా మారిందన్నారు. విద్యుత్ ప్రమాదాలకు కారణమవుతున్న లూప్‌లైన్లు వెంటనే సరిచేసి, పాడి, పశువులు, మనుషుల ప్రాణాలు పోకుండా చూడాలన్నారు. పాడిపశువుల మృతి చెందితే తక్షణమే ఒక్క పశువులకు రూ.40వేలు విద్యుత్ శాఖ అర్థిక సహాయం చెల్లిస్తుందన్నారు. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను రైతులు అధికారులకు సమర్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, మండల కార్యవర్గ ఒగ్గు మల్లయ్య, చంద్రబాబు, రైతులు ఉన్నారు.

## ప్రజల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేశా: ఎంపిపి



ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపిడిఓ గీత తదితరులు

**ఘట్‌కేసర్, జూలై 3, ప్రభాతవార్త:** ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతో ఘట్‌కేసర్ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో బుధవారం ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి సభ్యులకు పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారులు శాలువా, పూలదండలతో సన్మానం చేశారు. ఎంపిపిని అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సిబ్బంది, నాయకులు సత్కరించారు. ఎంపిపి మాట్లాడుతూ ప్రజల ఆధరణతో 2019లో అవుషాపూర్ ఎంపిటిసిగా గెలుపొందగా మెజారిటీ ఎంపిటిసి సభ్యుల సహకారంతో ఘట్‌కేసర్ మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యాయని తెలిపారు. నిధులు రాక ఆశించిన అభివృద్ధి చేయలేకపోయామని పలువురు ఎంపిటిసి సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలైన నిధులతో గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధిపనులు చేపట్టడం జరిగిందన్నారు. తన ఐదేండ్ల పదవీ కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి ఏసమస్య ఎదురైనా స్పందించి అధికారులతో చర్చించి పరిష్కారం చేశామని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత డబ్బులు వెచ్చించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు ఎంపిపిగా సేవలు అందిస్తుండగా అందరి ఆధరాభిమానాలతో మేడ్చల్ శాసనసభ్యులుగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రావడంతో ఉహించని విధంగా తనకు ఆశించిన దాని కంటే అధిక ఓట్లు వచ్చాయని తెలిపారు. ఘట్‌కేసర్ మండల ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉంటానని భవిష్యత్‌లో ప్రజలకు మరిన్ని సేవలు చేసేందుకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిధుల కంటే 4 రెట్లు సొంత నిధులు కేటాయించి సామాజిక సేవలు చేశామని తెలిపారు. తన ఎంపిపి పదవీ కాలంలో అభివృద్ధికి సహకారం అందించిన అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ గీత, వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపిఓ రవి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఎంపిటిసి సభ్యులు గట్టగల్ల రవి, పులకంటి భాస్కర్‌రెడ్డి, కొమ్మిడి శోభారాణి, మలిపెద్ది వెంకట్‌రాంరెడ్డి, బొడ్డు వినోద నాగార్జున్, కందుల సరళ, నిరుడి రామారావు, కోఆప్షన్‌సభ్యులు ఎండి.ఇక్బాల్, మాజీ సర్పంచులు ఏనుగు కావేరి, కొంతం వెంకట్‌రెడ్డి, ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, నల్లొళ్ల యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ కాలం పూర్తి చేసున్న ఎంపిపి, జడ్పిటిసిలు



పదవీ కాలం పూర్తి చేస్తున్న నాయకులకు వీడ్కోలు పలుకుతున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, జూలై 3, (ప్రభాతవార్త) :** నేటితో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం ముగియడంతో ఫరూఖ్‌నగర్ మండల ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘన వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మండల ప్రాదేశిక సభ్యులైన ఎంపీటీసీ, జడ్పీటీసీలను శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019 జూల్ 04 నుంచి నేటి వరకు 5 సంవత్సరాల పాటు విశేష సేవలు అందజేసిన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ప్రత్యేక అభినందనలు అని అన్నారు.

## నర్కుడలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



**శంషాబాద్ జూలై3,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. బుధవారం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, 30లక్షల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు, జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్, 78 లక్షల నిధులతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానినన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జడ్పిటిసి తన్విరాజు నర్కుడ గ్రామంలో చాలా అభివృద్ధి పనులు చేశారని వారిని ప్రత్యేకంగా అభినందింఆచరు. సర్దార్ సర్వాయి పాపన్న గురించి మాట్లాడుతూ...ఆయన తెలంగాణలో మొగులుల పాలన అంతం ముందుంచి బహుజన పాలనకు శ్రీకారం చుట్టారని మహారాష్ట్రలో శివాజీ ఎలా అయితే పోరాటం చేసి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారో తెలంగాణలో సర్వాయి పాపన్న కూడా బహుజనల అధికారానికి పాటుపడ్డాడు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తన్విరాజ్, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సతీష్, శంషాబాద్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జూలై 3, ప్రభాతవార్త:** చదువు రావడం లేదని మనస్థాపం చెందిన ఓ 13 సంవత్సరాల బాలుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం...మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఉంటూ కూలీపని చేసుకొనే మహిళ ఈదులగంటి ఇందిరకు రాజు (13) సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. బొల్లారంలోని ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతూ అక్కడే హాస్టల్‌లో ఉంటున్నాడు. వేసవి సెలవులకు శివారెడ్డిగూడకు తన తల్లి ఇందిర వద్దకు వచ్చి ఉన్నాడు. వేసవి సెలవుల అనంతరం ఇందిర బొల్లారం పాఠశాలలో సంప్రదించగా అక్కడ హాస్టల్ సౌకర్యం లేదని చెప్పడంతో సోమవారం తన కొడుకు రాజును తీసుకొని ఐదవ తరగతి గురుకుల పాఠశాల అడ్మిషన్ కోసం మహబూబాబాద్‌కు వెళ్లింది. అక్కడ గురుకుల టీచర్లు రాజుకు అడ్మిషన్ అర్హత కోసం కొన్ని ప్రశ్నలు అడుగగా రాజు ఏఒక్క దానికి సమాధానం చెప్పలేదు. రాజుకు ఏమి రావడం లేదని మరో స్కూల్‌లో చేర్పించాలని గురుకుల సిబ్బంది సూచించారు. దీంతో తల్లి కొడుకులు తిరిగి శివారెడ్డిగూడకు వారి ఇంటికి వచ్చేశారు. మంగళవారం ఉదయం రాజు తన తల్లితో అమ్మ నాకు ఏమి రావటం లేదు నేను ఏలా చదువుకోవాలి అని తన తల్లితో చెప్పి వాపోయాడు. ఏమి కాదు నిన్ను మంచి పాఠశాలల్లో చేర్పించి విద్య అందేవిధంగా చూస్తానని భాధ పడకు అని చెప్పి ఇందిర కూలీ పనికి వెళ్లింది. ఇందిర మధ్యాహ్నం 1 గంటకు ఇంటికి రాగా రాజు రేకుల ఇంట్లో ఇనుప రాడ్‌కు ఉరివేసుకొని ఉన్నాడు. దీంతో ఇందిర చుట్టుపక్కల వారి సాయంతో రాజుని కిందకు దింపగా చనిపోయి ఉండటంతో బోరున విలపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి 194 బిఎస్ ఎస్ చట్టం కేసు నమోదు చేసుకొని ఎస్ఐ రామునాయక్ దర్యా ప్తు చేస్తున్నారని సీఐ సైదులు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ బలోపేతానికి కృషి చేయాలి

**-స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



కోట్‌పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర సభాపతి వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్

**కోట్‌పల్లి జూలై 3,ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్ కమిటీని బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సభాపతి వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రంలో బుగ్గపూరం గ్రామంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, డైరెక్టర్‌లచే ప్రమాణం స్వీకారం చేయించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. మార్కెట్ యార్డులోఉత్పత్తులను అమ్మకం వలన రైతుల అధిక లాభాలు గడించవచ్చున్నారు. తూకం సమయంలో అవకతవకలు జరగకుండా మార్కెట్ కమిటీ యంత్రంగం పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులు ఉత్పత్తులు అమ్ముకోవడానికి వచ్చిన సమయంలో సరళీకృతంగా అమ్మకాలు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తమ పరిధిలో గత రైతులకు ఉత్పత్తులను మార్కెట్ కమిటీ యార్డులోనే అమ్మే విధంగా అవగాహన కలిగించాలన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఎంత ప్రాముఖ్యత ఇచ్చారో అదే బాటలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుడా అదే బాటలో నడుస్తూ రైతులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అదే విధంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు మార్కెట్ కమిటీ రైతులకు వర్తకులకు మధ్య అనుసంధానంగా పని చూస్తూ ఎవరికీ నష్టం జరగకుండా చూస్తూ మార్కెట్ యార్డును ముందుకు తీసుకెళ్ళాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నిర్మాణానికి కావల్సిన నిధులను మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం కోట్‌పల్లి మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు ఈకార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా, వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఆన్సారీ, జట్పీటీసీలు, ధారసింగ్, సంతోష, ఎంపీపీలు శ్రీనివాస్‌రెడ్డి, అనురాధ, పీఏసీఎస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కోట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, బంట్వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, కోట్‌పల్లి ఎంపీటీసీ మహేష్‌గౌడ్, కోట్‌పల్లి మాజీ సర్పంచు నక్కల విజయలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీల బలోపేతానికి ప్రత్యేక చర్యలు

**-శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అంగన్‌వాడీలలో అందిస్తున్న పౌష్టిక ఆహారం, పూర్వ ప్రాథమిక పాఠశాలలో చిన్న పిల్లలకు బోధించే పాఠ్య ప్రణాళిక, ఆటపాటలపై సిడిపిఓలు, సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అంగన్‌వాడీలలో గతంలో మాదిరిగా కాకుండా పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పిల్లలకు ఆటలు, పాటలతో పాటు ప్రాథమిక విద్యగా బోధనలు గావించాలన్నారు. షామ్ (అతి తీవ్ర లోప పోషణ) మాయ్ (తీవ్ర లోప పోషణ) పిల్లలను గుర్తించి వారికి కావాలిసిన పౌష్టిక ఆహారంతో పాటు బాలామృతాన్ని పిల్లలకు కచ్చితంగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామాల వారిగా ఆశ, అంగన్‌వాడీ , ఎన్ఎంలతో పాటు రాష్ట్రీయ బాల స్వాత్యా బృందాలతో కలిసి అంగవైకల్యం, బుద్ధి మ్యాంధ్యం పిల్లలను గుర్తించి 21 రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో 1079 మంది అంగవైకల్యం గలవారుగా నమోదు చేసుకోవడం జరిగిందని, నెల రోజులలోపు సదరం క్యాంప్‌లను నిర్వహించి గుర్తింపు కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగవైకల్యంతో కూడుకున్న వ్యక్తులకు ఖాళీలను గుర్తించి రిజర్వేషన్ల ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె తెలిపారు. బుద్ధి మ్యాందం, బదిరుల సౌకర్యార్థ నిమిత్తం మండల కేంద్రాల్లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా బుద్ధి మాంద్యం పిల్లలకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణతోపాటు పునరావాసాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి, శివ రెడ్డి పేటలోని అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ప్రత్యేక కార్యదర్శి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలలకు అభ్యసిస్తున్న పాఠ్యంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఇన్‌చార్జీ అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఎంహెచ్‌ఓ పల్వాన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ డిడబ్ల్యుఓ వెంకటేశ్వరమ్మలు పాల్గొన్నారు.

## హోటళ్ళలో పరిశుభ్రతను పాటించాలి

**కొడంగల్, జూలై 3ప్రభాతవార్త** మున్సిపల్ పరిధిలోని హోటళ్ళు, రెస్టారెంట్‌ల్లు, టిఫిన్ సెంటర్లు, పానిపూరి విక్రయించే వ్యాపారులు పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ అన్నారు. మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బుధవారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని హోటళ్ళు, రెస్టారెంట్‌లు, టిఫిన్ సెంటర్‌లు, బేకరి షాప్స్, పాని పూరి బండ్లు ఇతరాత్ర ఆహర సంభందిత యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా హోటళ్ళు, రెస్టారెంట్‌లలో నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఆహార పదార్థాలను తయారు చేస్తు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తమతమ షాపుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అన్ని రకాల ఆరోగ్య పరమైన పరీక్షలు చేయించి ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించిన సమయంలో అట్టి రిపోర్టులను చూపించాలని అన్నారు. కుళ్లిపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉంచినచో అట్టి హోటల్స్‌ను ఎలాంటి నోటీసు లేకుండా తక్షణమే సీజ్ చేయడం జరుగుతుందని అన్ని షాప్స్ యజమానులకు మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.



చిరజీవిరెడ్డికి స్వాగతం పలుకుతున్న మెటల్‌కుంట గ్రామస్థులు

## ఆర్మీలో పదవీ విరమణ పొందిన చిరంజీవికి ఘనస్వాగతం

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:** ఆర్మీలో సేవలు అందించి పదవీ విరమణ పొందిన మండలంలోని మెటల్‌కుంట గ్రామానికి చెందిన జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి సోదరుడు గుండంగారి చిరంజీవిరెడ్డికి గ్రామంలో ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. పదవి విరమణ పొందిన చిరంజీవిరెడ్డి గ్రామానికి చేరుకోగా ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గ్రామస్థులు దేశానికి సేవలందించి స్వగ్రామానికి చేరుకున్న చిరంజీవిరెడ్డిని పూలమాలలు, శాలువులతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

## ట్రిబుల్ ఐటికి ఎంపికైన చేర్యాల విద్యార్థులు

**కంది, జూలై 3, ప్రభాతవార్త:** మండలంలోని చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న 5 మంది విద్యార్థులు బసరాలోని ట్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో విద్యను అందుకున్న సదులా కావ్యాంజలి, క్యాసారం శృతి, బర్ల కీర్తనా, టి సాయి చరణ్‌రెడ్డి, సైదా నజనీన్‌లు ట్రిబుల్ ఐటికి ఎంపికైనారన్నారు. ట్రిబుల ఐటికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

**శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని...**

**చౌటకూరు, జూలై 3, ప్రభాతవార్త:** శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 10జిపిఏ సాధించిన విద్యార్థిని బింధు బాసరలోని ట్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థిని బింధును పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

**ఇద్దరు రంగంపేట విద్యార్థులు...**

**కొల్చారం, జూలై 3 ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరంలో కొల్చారం మండల పరిధిలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఇ. నందిని (10 జేపీఏ), బి. భూపాల్ (9.8 జీపీఏ)లకు బాసర ఐఐటీలో సీట్లు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థి సంఘాల నాయకులపై చర్యలు తీసుకోవాలి



ఖేడ్ ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**నారాయణఖేడ్, జూలై 3 ప్రభాతవార్త:** వివిధ కారణాలతో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. బుధవారం ఆర్డీఓ అశోక్ చక్రవర్తికి విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై 15 రోజులు కాకముందే పలు విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపు నిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. నిజంగా విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసినవారయితే మరి విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎందుకు ఉండటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధానాలు అంటే ఒక సంఘం, కేంద్ర ప్రభుత్వం విధానాలు అంటూ ఒక సంఘం కేంద్ర ప్రభుత్వ విధానాలు అంటూ నిరసనగా అంటూ నిరంతరం బందులకు పిలుపునిస్తే విద్యార్థుల చదువులు సాగేదెట్ల అన్నారు. విద్యార్థుల సమస్యలపై చిత్తశుద్ది ఉంటే కలెక్టరు కార్యాలయంముందు అసెంబ్లీ ముందు ఆందోళనచేయాలి కాని విద్యాసంస్థలు బంద్ చేయడం ఏమిటని వారన్నారు. విద్య సంస్థల బందులకు పిలుపునిస్తున్న విద్యార్థి సంఘాల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కళాశాలలకు బంద్ చేయించకుండా చూడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పుండరీకం, అంబాదాస్, భూపాల్ తదిదరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ ఎంపిపి, ఎంపిటిసిలకు ఘనసన్మానం



ఎంపిపి, ఎంపిటీసీలకు ఘన సన్మానం చేస్తున్న దృశ్యం

**టేక్మాల్, జూలై 3 , ప్రభాతవార్త:** ఎంపిపి, ఎంపిటీసీల పదవీకాలంలో వారికి మండల సమావేశ మందిరంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల ఎంపిపి అధ్యక్షులు చింత స్వప్న మాట్లాడుతూ 5 ఏళ్ల పదవీకాలంలో ప్రజా సమస్య పరిష్కారం కోసం అధికారులతో కలిసి పని చేశామన్నారు. ఇప్పుడు ప్రత్యేకాధికారులు పరిపాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. స్థానిక ఎన్నికలు జరిగేంత వరకు మాజీలమైన మెము ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. అందుకు అధికారులు అందుబాటు ఉండి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇందులో జడ్పీటీసీ సరోజ,ఎంపిడిఓ రియాజోద్దిన్, తహశీల్దార్, క్రిష్ణ,ఎఓ రాం ప్రసాద్, పిఆర్ ఎఇ గోపాల్, ఎంపిటీసీలు,మంజుల, సురేందర్, నారాయణరెడ్డి, వాణి, రంబాయి,లచ్చుమ్మ,ఎఇ ఉదయ్‌భాస్కర్, పంచాయితీ కార్యాదర్శులు, మండల నాయకులతో పాటు తదితరులున్నారు.

## రైతుబంధుకై రైతుల అభిప్రాయ సేకరణ

**మనూర్, జూలై 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో బుధవారం రైతు బంధు పంపిణికై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు రైతుల అభిప్రాయాన్ని సేకరించారు. సొసైటీ అధ్యక్షులు కే శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభిప్రాయ సేకరణలో రైతులు అభిప్రాయాలనుఅధికారులకు వివరించగా అధికారులు రైతుల అభిప్రాయాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందచేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా సహకారధికారి తుమ్మ ప్రసాద్, పి విజయ కుమార్, అరుణ్‌కుమార్, సంఘం డైరెక్టర్లు విజయకుమార్, హనుమంత రెడ్డి, అశోక్, గోవింద్‌రావు పాటిల్, వైస్ చైర్మన్ వీరమ్మ హనుమంత్‌రెడ్డి, సంఘం సీఈఓ పి జనార్దన్, సంఘం సిబ్బంది రాజ్‌కుమార్, టి అంజయ్య, ఏఈవోలు సంగమేశ్వర్, సాయి కిరణ్‌రెడ్డి, మైపాల్ పాల్గొన్నారు.



రైతు బంధుపై రైతుల అభిప్రాయాన్ని సేకరిస్తున్న అధికారులు

# రామచంద్రాపురం డివిజన్‌లో జోనల్ కమిషనర్ పర్యటన

**రామచంద్రాపురం, జూలై 3, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లోని నెలకొన్న సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకునేందుకు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వినతి మేరకు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం కాకతీయనగర్ కాలనీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని కార్పొరేటర్ వినతిపత్రం అందచేసిన సందర్భంగా కాకతీయనగర్ సొసైటీ కార్యాలయంలోఉన్న ఖాళీస్థలాన్ని కమిషనర్ పరిశీలించారు. అశోక్‌నగర్, జ్యోతినగర్, మధ్యభాగంలో పర్యటించి గత ప్రభుత్వ హయాంలో బాక్స్ డ్రైన్‌నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు కాకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వెంటనే పనులను ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శ్రీసాయి నగర్ కాలనలోని థీమ్ పార్కును సందర్శించి ఎక్కడ లేని విధంగా తీర్చిదిద్దిన కార్పొరేటర్‌ను కమిషనర్ అభినందించారు. కాలనీలోని డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా రామచంద్రారెడ్డి నగర్ కాలనీ నుంచి ఓల్డ్ రామచంద్రాపురం వరకు ఉన్న రాయసముద్రం చెరువు అభివృద్ధి పనులు పరిశీలించారు. ఓల్డ్ రామచంద్రాపురంలో ఉన్న పాత మీట్ మార్కెట్‌ను నూతన మోడల్ మీట్ మార్కెట్‌గా నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించారు. రామచంద్రాపురం నుంచి సండే మార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్కులో మంజురైన నిధులతో పనులు ఎందుకు ప్రారంభం కాలేదని జడ్పీ అధికారులను అడిగితెలుసుకున్నారు. మంజూరైన నిధులతో వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

**భారతీ నగర్‌లో పర్యటన...**

భారతీనగర్ డివిజన్‌లో జోనల్‌కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఈఈ శంకర్, పారిశుధ్యం విభాగం అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగ పర్యటించి డివిజన్‌లో చేపడు తున్న పనుల గురించి అడిగితెలుసుకున్నారు. బొం బాయి కాలనీలో రైతు బజార్, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కమిషనర్ సందర్శించారు. పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశిం చారు. బిడిఎల్ కాలనీలో పార్కు నిర్మించాలని ఎచ్ఐజి కాలనీలో అశోక్‌నగర్ గేట్ దగ్గర రోడ్డు పనులకు అధిక నిధులు మంజూరు చేయాలని కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కమిషన్‌కు వినతి చేశారు. కార్యక్రమంలో డీఈ నరేందర్, ఏఈ చంద్రశేఖర్, కాలనీ అధ్యక్షులు, సర్కిల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎంపిటిసిలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌రావు, ప్రభాకర్‌రెడ్డి

## ఎంపిటిసిలకు ఘన సత్కారం

**తొగుట, జూలై 3, ప్రభాతవార్త:** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అభినందన పూర్వక అత్మీయ సన్నాహక సమావేశంలో దుబ్బాకలో బుధవారం నిర్వహించారు. ఐదేళ్ల పాటు ప్రజాజీవితంలో ఎంపిటిసిలుగా పనిచేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని.. ప్రజాజీవితంలో పదువులు శాశ్వతం కాదని ఎమ్మెల్యేలు హరీష్‌రావు, ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు హరీష్‌రావు, ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ఎంపిటిసిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిటిసిలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, సుతారి లలితరమేష్, కన్నయ్యగారి కవిత తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**కంది, జూలై 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆయుధ కర్మాగారంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంద్రకరణ్ ఎస్ఐ పి.విజయ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతాయో, ఏయే రూపాల్లో జరుగుతాయో చెప్పలేమని, అందుకు గుర్తు తెలియని వ్యక్తులతో, ఫోన్‌లలో అనవసరంగా చర్చించవద్దని, ఫోన్‌లలో లింక్‌లపు, మెస్సేజ్‌లపై క్లిక్ చేయద్దని, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్‌లో రీల్స్ చూడటం మూలంగా సైబర్ నేరగాళ్ల ఫోటోలను మార్ఫింగ్ చేసి న్యూడ్ ఫోటోలు తయారు చేసి ఎంతోమందిని మానసికంగా, ఆర్థికంగా నష్టపరుస్తున్నారని, అందుకు ఫోన్‌లలో అనవసర వాటిపై స్పందించవద్దన్నారు. సైబర్ నేరాలకు గురియితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. పోలీసు హెల్ప్‌లైన్ నంబర్ 100కు డయల్ చేసి ఫిర్యాదుచేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, పోలీసు హెడ్ కానిస్టేబుల్ వి హరిలాల్, బి రాందాస్, డి కొమరయ్య, ఉపాధ్యాయులు సిహెచ్ రజిత, ఎస్ రవీందర్, బి కనకదుర్గ, చవాన సుభాన్‌సింగ్, ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



మాట్లాడుతున్న రవికుమార్

**చేర్యాల, జూలై 3,ప్రభాతవార్త :** మునిసిపల్ కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకు రూ. 26వేల రూపాయలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణంలో ఏర్పాటు చేసిన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సంతోష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.సమావేశంలో ఇప్పకాయల శోభ,రాళ్ళబండి భాస్కర్,యూనియన్ నాయకులు సంతోష్,యాదయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ను విధుల నుండి తొలగించాలి

**చేర్యాల, జూలై 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్‌కు బుధవారం వినతి పత్రం అందించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం ఎస్ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్యాపకుల బృందం జూన్29న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాసం చేర్యాలలో కలిసి పూల బొకేలిచ్చి రాజకీయా నాయకుల్లా అధ్యాపకులు కలవడం సరైంది కాదని,కళాశాల బృందంపై విచారణ జరిపించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆముదాల రంజిత్‌రెడ్డి,తాడూరి భరత్ కుమార్,రాకేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## భూంపల్లి విద్యార్థికి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు

**మిరుదొడ్డి, జూలై 3, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూంపల్లిలో టెన్త్ చదివిన ఉల్లెంగ్గల వర్ష 9.8 జీపీఏ ఉత్తీర్ణులై బుధవారం ప్రకటించిన ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించిన సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మీ వెంకటయ్య, పాఠశాల హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూంపల్లి విద్యార్థికి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు రావడం సంతోషంగా ఉందన్నారు. రెండో ఫేస్‌లో మరి కొంత మంది భూంపల్లి విద్యార్థులకు సీటు లభిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు.



సిర్గాపూర్‌లో ప్రధాన రోడ్డుపై గుంత గుంతలమయమైన దృశ్యం

## సిర్గాపూర్ ప్రధాన రోడ్డు గుంతల మయం

**సిర్గాపూర్, జూలై 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు గుంతలమయంకావడంతో ప్రయాణీకులు నిత్యం పాట్లు పడుతున్నారు. చిన్న పాటి చినికు కురిసినా రోడ్డంతా చిత్తడిగా మారిపోవడంతో రోడ్డు ప్రయాణం సంకటంగా మారిందని వాహన చోదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి గుండానే నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకాలు సాగుతుంటాయి. నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్ పట్టణానికి ఈ దారి గుండానే ప్రజలు ప్రయాణించాల్సి ఉంటుంది. పాలకులు మారిన రోడ్డు దుస్థితి మారపకపోవడం విడ్డరంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు రోడ్డు దుస్థితిని మార్చాలని, సురక్షిత ప్రయాణానికి బాటలు వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పంటలకు మద్దతు ధరలను ప్రకటించాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జూలై 3, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రైతులకు కంటి తుడుపు చర్యగా నామమాత్రం మద్దతు ధరలను ప్రకటించడం సరికాదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అధారంగా రైతులకు మద్దతూ ధరలను ప్రకటించాని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. వాన కాలం పంట సంబంధించి యూరియా, ఎరువులు అన్ని అందుబాటులో ఉంచాలని ముందస్తు ప్రణాళిక ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి, కర్ణాటక, కేరళ తరహాలలో రాష్ట్రంలో ధరలు నిర్ణయించడానికి కమిషన్ సీఏ సీసీ వేసి రాష్ట్రంలో పండే అన్ని పంటలకు మద్దతు ధరలను అందించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు నీల బిక్షపతి, ఉల్లంపెల్లి సాయిలు,దయానంద్, దాసరి చక్రపాణి,,గాంధారి శ్రవణాచారి, సార్ల బంధామ నర్సింలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరొద్దు

**కొమురవెల్లి, జూలై 3, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటిమి కోసం పనిచేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నం చేస్తున్నారని వారికి ఏమాత్రం విజ్ఞత ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరొద్దని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. కొమురవెల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డా వారు మళ్లి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మా పార్టీలోకి రావాలని ప్రయత్నం చేశారని మేము వారిని అడ్డుకుంటున్నామని తిరిగి వారి కుల సంఘాల నాయకులతో రాయబారం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నం చేస్తున్నారని అ అలోచన విరమించుకోవాలన్నారు.10 యేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్న పార్టీని పట్టుకొని పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు,నాయకులు ఎందరో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. సమావేశంలో జంగని రవి, రాకేం ప్రభాకర్, ఏర్పుల రాజు, మహేష్, ఉప్పల వంశీకృష్ణ, వీరేశం,దేవరాయ రాజు, కనకరాజు, కృష్ణ, బిక్షపతి,శివ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయి

### ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం, జూలై 3 ప్రభాతవార్త:** పదవిలోఉన్న కాలంలో ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కొల్చారంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుల పదవీ కాలం ముగియడంతో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు వారి పదవీ కాలంలో జరిగిన అనుభూతులను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, వైస్ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులను



ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటేలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవిలో ఉన్నప్పుడు చేసినసేవలే చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్, సామల మమత యాదగిరి, ఉదయ వేమారెడ్డి, సాయిని భాగ్యలక్ష్మీ సిద్ధిరాములు, గోకని మాధవి రాజాగౌడ్, ఆరుట్ల ఎల్లయ్య, లలిత రామచందర్, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## రైతుభరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** రైతుభరోసా నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌తో కలిసి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతు భరోసా నిధులను 15వేల రూపాయలు ఇస్తామని హామి చేసిన నేటి వరకు రైతు భోరోసా ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. యాసంగి సీజన్ ప్రారంభం అయినా నేటి వరకు రైతులకు పంట పెట్టుబడి అందించకుంటే రైతులు ప్రయివేటు అప్పులను ఆశ్రయించాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి : ఎంపిపి



ఎంపిపి దేవానంద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, జూలై 3 ప్రభాతవార్త:** ఐదేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, సభ్యులు, అధికారుల సహకారంతో గ్రామాల్లో పెద్దఎత్తున పనులు చేపట్టినట్లు అమీన్‌పూర్ ఎంపీపీ దేవానంద్ తెలిపారు. బుధవారం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీరామ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు, సన్మానసభను ఏర్పాటుచేశారు. ఎంపీపీ దేవానంద్, జెడ్పీటీసీ గంగుల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఎంపీటీసీలను, తాజా మాజీ సర్పంచులను వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన నాయకులు పాల్గొని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా ఎంపీపీ దేవానంద్ మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో ప్రజలకు అందించన సేవలు ఎంతగానో సంతృప్తినిచ్చాయని తెలిపారు. ఈ క్యాక్రమంలో జెడ్పీటీసీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నాగేషన, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, ఎంపీవో రాజ్‌కుమార్, పార్టీ నాయకులు, ఆయా గ్రామాల కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చీడపీడల నుంచి రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎడిఎ

**కంగ్టి, జూలై 3 ప్రభాతవార్త:** పంటలకు సోకిన చీడ పీడల నుంచి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ నూతన్‌కుమార్ అన్నారు.బుధవారం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామ పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు వేసిన పంట పొలాల్లోని పంటలను పరిశీలించారు. పెసర పంటకు సోకిన మోసాయిక్ తెగుల నివారణకు వెక్టర్, తెల్లదోమను నివారించడానికి అజాడిరాక్టిన్ 0.03 డబ్ల్యుఎస్‌పీ, ఐదు గ్రాములు 101 లేదా మిథైల్ డెమోటాన్ 25 ఈసీ 1.6 ఎంఎల్ లేదా థయోమెథాక్సామ్ 25 డబ్ల్యుడీ పిచికారి చేయాలని సూచించారు. పంటల్లో కలుపు తీయడం వల్ల అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యకమంలో ఎంఏఓ వెంకటేశం, ఏఈఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిన్నరగా పూర్తికాని వారసత్వ మార్పిడి

**సంగారెడ్డి టౌన్, జూలై 3, ప్రభాతవార్త:** వారసత్వ మార్పిడి కోసం ఏడాదిన్నరగా ఆర్‌డిఓ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోందని జంగిలి వినోద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. జంగిలి వినోద్ కథనం ప్రకారం...జంగిలి వినోద్ తండ్రి జంగిలి రాములు 9 ఆగస్టు 2022న తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. తండ్రికి హత్నూర మండలంలోని కొన్యాల గ్రామంలో వ్యవసాయ భూమి ఉంది. తండ్రి రాములుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉంది. 30 జనవరి 2023న డిసి ధరణి పోర్టల్ ద్వార వారసత్వం కొరకు ధరఖాస్తు చేసుకున్నారు. హత్నూర తహసీల్దార్‌కు సంప్రదిస్తే సంగారెడ్డిలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ధరఖాస్తు పెండింగ్‌లో ఉందని అధికారులు చల్లగా కబురు చెబుతున్నారన్నారు. సంగారెడ్డిలోని ఆర్‌డిఓ కార్యాలయాన్ని సంప్రదించినా ప్రయోజనం లేకుండా పోతోందని వినోద్ విచారం వ్యక్తం చేస్తున్నాడు. ఉన్నతాధికారులు స్పందించి తనకు వారసత్వ మార్పాడికి అవసరమైన పత్రాలు అందేలా చూడాలని వినోద్ వినతి చేస్తున్నాడు.

## అయిల్‌ఫామ్ పంటల పరిశీలన

**నంగునూర్, జూలై 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ ం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ ం కార్యక్రమంలో భాగంగా బుధవారం డిఆర్‌డిఓ జయదేవ్ అర్య నంగునూర్ గ్రామ పంచాయతీ అవరణలో మొక్కలను నాటి అనంతరం హార్టికల్చర్ అయిల్ ఫాం సాగు చేసుకుంటున్న రైతుల పొలాలను సందర్శించి పనులను పరిశీలించి పనులు బాగా జరగాయని సంతోషం వ్యక్తం చేశారు. రైతులు త్రివేణి,సంతోష్‌రెడ్డిలతో పనులను అడిగి తెలుసుకున్నారు. కార యక్రమంలో ఎపిఓ ప్రభాకర్‌రావు, ఏపీఎం పంగలింగం, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, టిఏలు శ్రీనివాస్,కొండల్‌రెడ్డి, కనకరాజు, ఎఫ్ఎ నరసింగరావు, కారోబార్ అశోక్‌కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

**జోగిపేట, జూలై 3, ప్రభాతవార్త:** ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేస్తుండగా విద్యుత్‌షాక్‌గు గురై జూనియర్ లైన్‌మెన్ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ఎర్రారంలో బుధవారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రారం గ్రామానికి చెందిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయాల్సి ఉండగా ఎల్‌సి తీసుకుని జూనియర్ లైన్‌మెన్ చంద్రశేఖర్(30), మాణిక్యంలు ఇద్దరూ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు పనులు చేపట్టారు. వీరిద్దరూ నేరెడిగుంట సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఎర్రారంలో చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మత్తు చేస్తుండగా, ఆ పనులు పూర్తవకముందే విద్యుత్ సరఫరా అయింది. దీంతో మరమ్మత్తు పనులు చేస్తున్న జూనియర్ లైన్‌మెన్ చంద్రశేఖర్ విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ సంఘటన స్థలానికి చేరకుని లైన్‌మెన్ మృతికి కారణాలు తెలుసుకున్నారు. అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అతడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలిని కోరారు.

## యువకుడి అదృశ్యం

**ఝరాసంగం, జూలై 3, ప్రభాతవార్త:** వివాహానికై కుటుంబ సభ్యులతో వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన జూన్ 28వ తేదీన చోటు చేసుకుంది. బుధవారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఝరాసంగం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కేసు నమోదుచేశారు. ఎస్ఐ కథనం ప్రకారం... జహీరాబాద్‌లోని మాణిక్‌ప్రభు వీధికిచెందిన చిట్టెంపల్లి సుబ్బమ్మ కుటుంబ సభ్యులు (భర్త, కుమారుడితో కలిసి) జూన్ 26వ తేదీన ఝరాసంగంలో బంధువుల పెళ్లికి వెళ్లారు. జూన్ 28న చిట్టెంపల్లి సుబ్బమ్మ భర్తతో కలిసి రాయికోడ్‌లో మరో వివాహానికి హాజరయ్యేందుకు వెళ్లగా సబ్బయ్య ఏకైక కుమరుడు దిలీప్ (36) ఝరాసంగంలోనే ఉండిపాయాడన్నారు. సుబ్బమ్మ రాయికోడ్‌లో వివాహ కార్యక్రమం ముగించుకుని ఝరాసంగంకు రాగా అక్కడ దిలీప్ అచూకి లేకుండాపోయింది. దిలీల్ ఆచూకి కోసం బంధువులు, స్నేహితుల వద్ద గాలించినా ప్రయోజనంలేకపోవడంతో బుధవారం దిలీప్ తల్లి సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేంద్‌రెడ్డి వివరించారు.



మాట్లాడుతున్న సిఐ లతీఫ్

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగహన సదస్సు

**రాయపోల్ జూలై 3 ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు,యువత పూర్తిగా అవగహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతిలు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్ వడ్డేపల్లి విద్యార్థినీ విద్యార్థులకు జాగృకత దివాస్ కార్యక్రమంలో భాగంగా మహిళల రక్షణ చట్టాల గురించి ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటి హ్యుమెన్, ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి వారు అవగహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి చట్టాల గురించి తెలిసి ఉండాలని బాలికల మహిళల రక్షణ గురించి తెలంగాణ ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు.విద్యార్థినీలు కష్టపడి చదివి ఎన్నో ఉన్నత స్థానాల్లో స్థిరపడుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని చదవాలని సూచించారు.సమాజంలో మగవారితో పోటీపడి ఉద్యోగాలు సాధిస్తున్నారని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని,కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు.భారతదేశంలో నూతన చట్టాలు జూలై1 నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**చిన్నశంకరంపేట, జూలై 3,ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్‌కుమార్ సూచించారు. బుధవారం గవ్వలపల్లి గ్రామంలో పర్యటించి పారిశుద్ధంపై ఆరాతీశారు. పారిశుద్ధం లోపంపై ఆరాతీశారు. నిత్యం గ్రామాలలో రోడ్లను శుభ్రం చేయించాలని, పంచాయతీ ట్రాక్టర్‌ను ఇంటింటికి పంపి తడి చెత్త–పొడి చెత్తను సేకరించాలన్నారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి, తడి చెత్త–పొడి చెత్తను వేరుగా ఉంచాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా వైకుంఠదామం చట్టూ మొక్కలను నాటాలన్నారు. గ్రామంలో పారిశుద్ధం లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఎంబీలు లేకుండా ఎటువంటి చెల్లింపులు చేయరాదన్నారు. గ్రామంలో జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ ఉన్నారు.

## ప్రభుత్వ భూములను రక్షించాలి

**చిన్నశంకరంపేట, జూలై 3,ప్రభాతవార్త:** గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములపై అధికారులు దృష్టి సారించాలని భూముల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శివరాజ్ కోరారు. బుధవారం సూరారంలోని అసైన్డ్ భూములు పరిశీలించారు. గ్రామంలోని అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయనే సమాచారంతో గ్రామానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామ శివారులో ఉన్న 1179 సర్వే నంబర్ అసైన్డ్ భూమిని కొంత మంది రియల్టర్లు అన్యాక్రాంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేస్తున్న రైతులను ఆసరాగా తిసుకొని వాటిని అద్దెల రూపంలో స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు. దాదాపు 30 ఎకరాలకు పైగా రైతుల అసైన్డ్ భూములను మరో గ్రామానికి చెందిన రియల్ వ్యాపారి కొనుగోలు చేశారని ఈ విషయమై తహసీల్దార్, జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. కో కన్వీనర్ భూపాల్, రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి కల్పించాలి

**చిన్నశంకరంపేట, జూలై 3,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆరోపించారు. బుధవారం ఈ మేరకు తహసీల్దార్ మన్నన్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా నిరుద్యోగ భృతి పేరుతో మోసం చేసిందని, కనీసం కొత్త ప్రభుత్వం అయినా అందిస్తుందనే ఆశతో ఉంటే ఆ ఊసే లేదన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మధు, బాబు, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పటాన్‌చెరు, జూలై 3,ప్రభాతవార్త:** జిన్నారం మండలం పరిధిలోని వావిలాల చౌదరి గూడెం కొర్లకుంట మాదారం, కొడకంచి, మంగంపేట్, ఉట్ల రాలకత్వ శివనగర్ అండూర్ ఇమామ్ నగర్ గ్రామాలలో బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ రవీందర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అతి త్వరలో మూడు కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీలు జానా భాయ్, లావణ్య,నరేష్, సంతోష, మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే క్రిష్ణ, ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు నిరంతరం ముందుంటాం

**ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి**

**పాపన్నపేట, జూలై 3,ప్రభాతవార్త:** పదవులు ఉన్నా, లేకపోయినా ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటామని ఎంపీపీ చందనా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చందనా ప్రశాంత్‌రెడ్డి ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చందన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని, ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించిన ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు కుమ్మరి జగన్, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి కో–ఆప్షన్ సభ్యులు గౌస్‌పాషa, ఏడుపాలయ ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ముందుకు రావడం హర్షణీయం

**జడ్పీ సిఇఓ జానకిరెడ్డి**

**హత్నూర, జూలై 3, ప్రభాతవార్త:** పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం హర్షనీయమని సంగారెడ్డి సిఇఓ జానకిరెడ్డి అన్నారు. బుధవారం హత్నూర మండలం సిరిపురం గ్రామంలో ఓసాడ్ వారి సహకారంతో మెడ్వాన్ ఆధ్వర్యంలో 42లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు గదులను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులు పాఠశాలల అభివృద్దికి ముందుకు రావలని కోరారు.సమావేశంలో ఓసాడ్ సంస్థ ప్రతినిధులు రాజు ఇందుకూరి, నరసింహారావు,ఎంఇఓ వెంకటనర్సింలుగౌడ్, మధుసూధన్‌రెడ్డి, మెడ్వాన్ డైరెక్టర్ వెంకటేశం,కమిటి చైర్మేన్ జయమ్మ, హెచ్.ఎం. మంజుల,మాజీ ఎంపిటిసి ఎం.నరేందర్ తదితరులు పాలొకగన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**జిల్లా వ్యవసాయాధికారి గోవింద్**

**నర్సాపూర్, జూలై 3, ప్రభాతవార్త :** విత్తన, ఎరువుల దుకాణాల దారులు, డీలర్లు ప్రభుత్వ నిభందనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లావ్యవసాయాధికారి ఎమ్.గోవింద్ హెచ్చరించారు.. బుదవారం నర్సాపూర్ పట్టణ పరిధిలోగల విత్తన,ఎరువుల దుకాణాలను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు నాణ్యతగా ఉన్నాయా లేదా అని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ విత్తన,ఎరువుల దుకాణా లదారులు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.ఎరువులను పిఒఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని సూచించారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్‌లు రోజువారి అప్డేట్ చేయాలని ఆదేశించారు. అంతేగాక ఈ దుకాణాల డీలర్లు ప్రభుత్వ నిభందనలు ఉల్లంఘించి నట్లైతే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి ఎమ్. గోవింద్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల వ్యవసాయాధికారి దీపిక, వ్యవసాయ విస్తీర్ణ అధికారి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల ప్రాదేశిక సభ్యులకు వీడ్కోలు

**జగదేవ్‌పూర్, జూలై 3 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ యాదగిరి ఆధ్వర్యంలో మండల ప్రాదేశిక సభ్యులకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పలువురు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపిటిసిలుగా ప్రజలకు అనేక సేవలు అందించామని, సరైన నిధులు ప్రభుత్వం నుంచి రానప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందామని తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఎంపిపి బాలేషంగౌడ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో తమతో పాటు పనిచేసిన వివిధ పార్టీలకు చెందిన ఎంపిటిసిలు పార్టీలకతీతంగా మండలాభివృద్ధికి సహకరించారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. పదవికి విరమణ తప్ప ప్రజా సేవకు విరమణ లేదని అన్నారు. ఎంపిడిఓ యాదగిరి, ఎంపిఓ శ్రీనివాస్‌వర్మలు మాట్లాడుతూ



ఎంపిపి, ఎంపిటిసిలను సన్మానించి మెమొంటోలు అందజేసిన దృశ్యం

ఎంపిటిసిలకు సరైన నిధులు లేకున్నా తమకు సహకరించి గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేశారని, ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఎంపిటిసిలు, ఎంపిపి, జెడ్‌పిటిసి పాల్గొని తమకు సహకారం అందించారని అన్నారు. తదనంతరం ఎంపిపి, ఎంపిటిసిలను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, తహసీల్దార్ కృష్ణమోహన్‌రావు, మండల వైస్ ఎంపిపి భగవంతం, మండల కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ఎంపిటిసిలు కవిత, కావ్య దర్గయ్య, స్రవంతి శివకుమార్, రమ్య రవి, మహేందర్‌రెడ్డి, మహేష్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ మదార్, జూనియర్ అసిస్టెంట్ అనిత, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసేవారికి పదవీ విరమణలేదు

**ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి**

**హత్నూర జూలై 3, ప్రభాతవార్త:** ప్రజాసేవచేసే వారికి పదవి విరమణ లేదని ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం హత్నూరలో ఎంపిటిసిలకు ఎంపిపి,జడ్పీటిసిలకు ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు అత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరై అమే మాట్లాడారు. జడ్పీటిసి,ఎంపిపి,ఎంపిటిసి,కో ఆప్షన్ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్‌లకు శాలువాలు కప్పి,మెమొంటోలను అందజేశారు.ఈసందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడారు.కార్యాక్రమంలో ఎంపిడిఓ శంకర్,ఎంపిఓ సువర్ణ పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రజాసేవలో ముందుండాలి

**టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**వెల్దుర్తి, జూలై 3 ప్రభాతవార్త:** పదవుల కోసం కాకుండా ప్రజల సేవ కోసం పార్టీలకు అతీతంగా గ్రామాల్లోని నాయకులు ముందుండాలని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని స్థానిక ఎంపీపీ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజలతో నిరంతరం మమేకమై మండల ప్రజాప్రతినిధులు ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించారని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కోసం పాటుపడ్డారని ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మెమొంటోలను అందజేశారు. అలాగే వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్‌తో పాటు ఎంపీటీసీలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, సుహాసినిరెడ్డి, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్త, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సుజాత, కాంగ్రెస్ నాయకులు వెంకట్రామిరెడ్డి, ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత పిల్లుట్ల గంగాధర్, మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు కృష్ణ, మల్లేశం, అశోక్‌గౌడ్, శేఖాగౌడ్, భాస్కర్‌గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, సతీష్, తాజా మాజీ సర్పంచులు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో విఘ్నేశ్వర, రిటైర్డ్ ఎంపీడీవో జగదీశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**వెల్దుర్తి, జూలై 3 ప్రభాతవార్త:** మండలంలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద భక్తుల కోరిక మేరకు విజయలక్ష్మీ, భూమలింగం గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం మాధవానంద సరస్వతి స్వామి ప్రారంభించారు. స్థానిక జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ ఉచిత వాటర్ క్యాన్‌లను పంపిణీ చేశారు. అనంతరం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన విజయలక్ష్మీ, భూమలింగం గౌడ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, భక్తులు పెంటారెడ్డి, అశోక్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రఘురాములు, మల్లేశం, మహిపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టింపులకు పోకుండా రాజీ పడటమే రాజమార్గం

**జూనియర్ సివిల్ జడ్జి , న్యాయమూర్తి కె.అనిత**

**నర్సాపూర్, జూలై 3, ప్రభాతవార్త :** పట్టింపులకు పోకుండా ఇరువర్గాల వారు రాజీ కుదుర్చుకొని ప్రేమాబిమానాలతో కలిసి మెలిసి ఉండటమే రాజమార్గమని జూనియర్ సివిల్‌జడ్జి, చైర్మన్ మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్,న్యాయమూర్తి కె,అనిత అన్నారు.బుదవారం నర్సాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ సౌజన్యంతో మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈలోక్‌అదాలత్ కార్యక్రమంలో ఒక కేసులో బార్యభర్తలు కుటుంభ సభ్యులు తరచు గొడవలు పడుతూ కేసులు నమోదై కోర్టు చుట్టు తిరుగుతూ మా ఇరువురి బార్యభర్తల సమయం వృధాకావడంతో కోపతాపాలతో మేము పట్టింపులకు పోయి ఇబ్బందులు పడుతున్నామని దయ చేసి ఈ కోర్టులో ఉన్న కేసును తొలిగించి మా కుటంబాలను కాపాడాలని కోరుకోవడంతో స్పందించిన జూనియర్ సివిల్‌జడ్జి, చైర్మన్ మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్,న్యాయమూర్తి కె,అనిత ఈ కేసు ను పరిశీలించి రాజీ కుదుర్చడం జరిగింది. ఈసందర్భంగా జూనియర్ సివిల్‌జడ్జి, చైర్మన్ మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్,న్యాయమూర్తి కె,అనిత మాట్లాడుతూ కుటుంభ తగాదాలు కక్ష సాధింపులతో పట్టింపులకు పోకుండాసామరస్యంగా ప్రేమానురాగాలతో సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. వీరి ఇరువురి కేసులను పరిశీలన చేసి ఇరువురి సమ్మతి మేరకు కోర్టులో ఉన్నటువంటి కేసును రాజీ కుదుర్చుకున్నందున అట్టి కేసును మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్ ద్వార 498(ఏ) ఐపిసి కేసును, పిఎల్‌సి కేసులో ఉన్నటువంటి ఫిర్యాదును కూడ తొలిగించడం జరిగింది.అనంతరం కక్షిదారులు లోక్‌అదాలత్ ద్వార మా కేసును పరిష్కరించినందులకు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది బి. స్వరూపరాణి, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రోజులుగా త్రీ ఫేస్ కరెంట్ ఇవ్వకపోవడంతో సబ్‌స్టేషన్‌ను ముట్టిడించిన గిరజనులు

**పాపన్నపేట, జూలై 3,ప్రభాతవార్త:**

మూడు రోజులుగా తమ రెండు గ్రామాలకు త్రీ ఫేజ్ కరెంట్ ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నామంటూ మొదలకుంట, నర్సింగరావు పల్లి గిరిజన తండాల రైతులు బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబందిత ఏఈ నిర్లక్ష్యం మూలంగా గత మూడు రోజులుగా తమ గ్రామం ఇరు ప్రక్కల రామతీర్థం,మల్లంపేట గ్రామాలకు త్రి ఫెజ్ కరెంట్ సరఫరా అవుతున్నప్పటికి తమ గ్రామమైన నర్సింగరావు పల్లి మొదలకుంట తండాలకు విద్యుత్ సరఫరా కావడం లేదంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయమై అధికారుల దృష్టికి తిసుకెళ్లిన పట్టించుకోకపోవడంతో బుధవారం ఉదయం పెద్ద సంఖ్యలో గిరిజన రైతులు సబ్ స్టేషన్‌కు చేరుకొని తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. తమ రెండు గ్రామాల్లో గల 100కు పై చిలుకు ట్రాన్స్‌ఫార్మర్ కింద నాట్లు వేయడానికి తూకం తిసి సిద్దంగా ఉన్నప్పటికి విద్యుత్ సరఫరా లేక నాట్లు వేయలేకపోతున్నామని వారు వాపోయారు. అధికారులు తమ గిరిజన తండాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇక ముందు కూడ ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ తండాలకు త్రీఫెజ్ కరెంటు సరఫరా చేయకపోతే మెదక్–బోడ్మట్‌పల్లి రహదారిపై రస్తారోకో చేస్తామని వారు హెచ్చరించారు.



కలెక్టర్‌కు పూలమొక్కను బహూకరిస్తున్న పల్లె జితేందర్‌గౌడ్

## మున్సిపల్ అభివృద్ధి పనుల టెండర్లు పూర్తి చేయండి

**మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 3, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపల్‌కు సంబంధించిన అభివృద్ధి పనుల టెండర్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను బహూకరించారు. ఈసందర్బంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు కృషితో రామాయంపేట పట్టణానికి మంజూరైన టియుఎఫ్ఐడిసి క్రింద మంజూరైన రూ.20 కోట్ల నిధులకు గాను రూ.10.8కోట్లకు టెండర్లు కాగా, మిగిలిన రూ.9.2కోట్ల పనులకు టెండర్లను పూర్తిచేయాలని ఆయన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే టెండర్లు పూర్తి చేస్తామని తెలిపారని పేర్కొన్నారు.

## మెదక్‌లో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**రామాయంపేట, జూలై 3, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ గత ఏడు సంవత్సరాలుగా మెదక్ పట్టణంలో, ఆయా పట్టణాలలో, పరిసర, మారుమూల గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ వృద్ధులకు, అవసరం ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్నాయని రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని తెలంగాణ ఎన్జీవోఎస్ సమావేశ మందిరంలో మెడిసిటీ ఆసుపత్రి, మేడ్చల్ వారి సహకారంతో, డాక్టర్‌ల బృందం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు డి. నరేందర్ పాల్గొని క్యాంప్‌ను పర్యవేక్షించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రెడ్‌క్రాస్ మెదక్ శాఖ కోశాధికారి డి.జి.శ్రీనివాసశర్మ వృద్దులకు, అవసరం ఉన్నవారికి సహాయ సహకారాలు అందించి ఉచితంగా బిపి మరియు డయాబెటిక్ పరీక్షలను నిర్వహించారు. అనంతరం జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమె యాదగిరి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంలో ఈ మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమం నిర్వాహకుడిగా వి.దామోదర్‌రావు వ్యవహరించి వివిధ నరగామాలలో విస్తృతంగా ప్రచారం చేసి శిబిర నిర్వహణకు కృషి చేయడం జరిగింది. మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ మందులు పంపిణీ చేయడంతో పాటు అవసరం ఉన్నవారికి, ఉచితంగా 124 మందికి పరీక్షలు, మందులను పంపిణీ చేస్తూ ఆపరేషన్ల నిమిత్తం మరో రెండు రోజుల్లో మెడిసిటీ ఆసుపత్రి మేడ్చల్‌కు తీసుకెళ్లి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వి.సతీష్‌రావు సేవలందించడంతో పాటు శిబిర నిర్వహణకు కృషి చేశారు. మెడిసిటీ ఆసుపత్రి డాక్టర్ల బృందం సంజయ్, శివకుమార్ పాల్గొని వైద్య శిబిరం విజయవంతానికి కృషి చేశారు.

## ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం

**బిజెపి సీనియర్ నాయకుడు శంకర్‌గౌడ్**



మాట్లాడుతున్న శంకర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 3, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు జంగంపల్లి శంకర్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ల స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, వ్యాపారాల కోసం మాత్రమే మాట్లాడుతున్నారని, మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. పట్టణ అభివృద్ధి మీద దృష్టి పెట్టాలన్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామిల కోసం పేద, మధ్యతరగతి ప్రజలు రుణమాఫీ, ఉద్యోగాలు, పెన్షన్‌లు, సొంత ఇల్లు వంటి పథకాల అమలు కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందక సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపాలిటీలో ఏ ఒక్క చిన్న పని కూడా చేయలేదని అన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల అసమర్థత, నిర్లక్షనయం కారణంగా ఈ ప్రాంతం అభివృద్ధి శూన్యంగా అయిందన్నారు. మున్సిపాలిటీలో ఇంటి పన్నులు అడ్డగోలుగా పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా భారం పడుతుందన్నారు. గతంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంటి పన్నుల నమోదులో అవకతవకలను సరిచేసి ఇంటి పన్నులు తగ్గించేందుకు ఎమ్మెల్యే రోహిత్‌రావు, కలెక్టర్ గార్లు చొరవ తీసుకుంటే పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందని బిజెపి తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నరేందర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల ఈవోగా కృష్ణ ప్రసాద్

**పాపన్నపేట,జూలై 3,ప్రభాతవార్త:**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాత ఆలయ ఈవోగా కృష్ణ ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఏడుపాయల దేవాదాయ శాఖ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంచార్జీ ఈవోగా పనిచేసిన వినోద్‌రెడ్డిని వేములవాడ ఏసీగా నియమించడంతో ఆయన స్థానంలో కృష్ణ ప్రసాదును నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలను స్వీకరించారు.



ఐఎంఏ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## ఐఎంఏ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

**గజ్వేల్ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి బుధవారం ఐఎంఏ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ విజయ్‌రావు, ట్రెజరర్ డాక్టర్ రాజేంద్రకుమార్ యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు డాక్టర్స్ చేస్తున్న సేవలు మరువలేనివని, గజ్వేల్ మెడికల్ అసోసియేషన్ భవనం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ లింగం, పురోహితులు రాజశేఖరశర్మ, ఐఎంఏ గజ్వేల్ సెక్రటరీ డాక్టర్ మహిపాల్, ట్రెజరర్ డాక్టర్ సుజాత, సీనియర్ డాక్టర్ నరేష్‌బాబు, డాక్టర్ పెంటాచారి, డాక్టర్ మల్లయ్య, నాగమున్నయ్య, కుమారస్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థిని నిత్యశ్రీ

**వర్గల్, జూలై 3 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం మైలారం గ్రామానికి చెందిన కుమ్మరి కనకయ్య, సరిత దంపతుల కుమార్తె నిత్యశ్రీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో 9.8 జిపిఏ సాధించింది. తల్లి దండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో బాసర లోని ట్రిపుల్ ఐటిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోగా బుధవారం విడుదలైన ఫలితాలలో ట్రిపుల్ ఐటికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు నిత్యశ్రీని అభినందించి సన్మానించారు. తమ కుమార్తెకు ట్రిపుల్ ఐటిలో సీటు రావడం సంతోషంగా ఉందని విద్యార్థిని తల్లిదండ్రులు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు : మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున దోమల నివారణ కోసం మురుగు కాలువల్లో, నీరు నిల్వ ఉన్న చోట్ల మందు పిచికారి చేయడంతోపాటు సాయంత్రం ఫాగింగ్ చేయించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని ప్రజలు వారి వారి ఇండ్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**కొండపాక, జూలై 3, ప్రభాతవార్త :** మహిళ ఆర్యవైశ్య సంఘం అధ్యర్యంలో కుకునూరుపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పల రాజు మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి పేరుమిద ఏకాదశి మొదలుకొని వచ్చే ద్వాదశి వరకు రోజు మహిళలు అన్న వండే ముందు అమ్మవారి పేరుమిద పిడికెడు బియ్యం తీసి పక్కన పెట్టడడం జరిగిందన్నారు. అ బియ్యాన్ని ద్వాదశి నాడు అన్నదానం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కాచం నవీన్, జిల్లా అర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం, కార్యవర్గ సభ్యులు కాపర్తి స్రవంతి, రమ్య, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి నుండి 12 మంది త్రిబుల్ ఐటికి ఎంపిక

**కొండపాక, జూలై 3, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లోని ఉన్న పాఠశాలల్లో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి బాసర త్రిబుల్ ఐటిలో సీట్లు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విడుదలైన త్రిబుల్ ఐటి పలితాల్లో కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల నుండి 12 మంది, కొండపాక బాలికల ఉన్నత పాఠశాల నుండి ఇద్దరు, సిర్సనగండ్ల ఉన్నత పాఠశాల నుండి 2 ఇద్దరు, మర్పడ్గ ఉన్నత పాఠశాల నుండి 2 ఇద్దరు, మంగోల్ ఉన్నత పాఠశాల నుండి ఒక్కరు, లకుడారం ఉన్నత పాఠశాల నుండి ఒక్కరు, దుద్దెడ ఉన్నత పాఠశాల నుండి ఒక్కరు చొప్పున విద్యార్థులు బాసరలోని త్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు అయన తెలిపారు. అయా పాఠశాలల హెచ్‌ఎంలను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అయన అభినందించారు. కుకునూరుపల్లి పాఠశాల నుండి అత్యధికంగా 12 మంది విద్యార్థులు ఎంపిక కావడంపట్ల గ్రామస్తులు, సామాజిక కార్యక్త పొల్కంపల్లి నరేందర్ అధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రయ్యతోపాటు ఉపాధ్యాయ బృందంను అభినందించారు. టాపాసులు కాల్చి, సంతోషంగా కేరింతలు కొడుతు డ్యాన్స్‌లు చేస్తు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం హెచ్‌ఎం బి.సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో చదివి ఉన్నత శికరాలకు చేరుకోవాలని తల్లిదండ్రుల పేరును, చదువుకున్న పాఠశాల, చదువు నేర్పిన గురువుల పేరును నిలబెట్టాని సూచించారు. ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్న వారందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనని తెలిపారు.

## 8న బిజెపి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ

**నర్సాపూర్ జూలై 3, ప్రభాతవార్త :** ఈ నెల 8న బిజెపి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ హన్మంతు వెంకటరమణారావు తెలిపారు. ఈసభను నర్సాపూర్‌లోని సాయికృష్ణా గార్డెన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు పాల్గొంటారన్నారు. ఈమేరకు ఈ కృతజ్ఞత సభ కు బిజెపి భూత్ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు జిల్లా స్థాయి ,పదాదికారులు,జిల్లా అన్ని మోర్చాల నాయకులు, బిజెపి పార్టీ కుటంభ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ధరణి సమస్యలను వేగంగా పరిష్కరించాలి

**చిన్నశంకరంపేట, జూలై 3,ప్రభాతవార్త:** ధరణి ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో రమాదేవి సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ముందుగా ధరణిలో పెండింగ్‌లో ఎన్ని ధరఖాస్తులు ఉన్నాయని ఆరా తీశారు. దరణిపై వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిశీలించి భూ సమస్యలను రోజూ వారిగా పరిష్కరించి తనకు సమాచారం అందించాలని తెలిపారు.కళ్యాణలక్ష్మీ,షాదిముభారక్ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరించి వెంటనే మంజూరుకు పెట్టాలన్నారు. కార్యాలయంలో రైతులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపధ్యంలో విద్యార్థు లకు కుల, ఆదాయపత్రాలను వెంటనేఅందించాలన్నారు.అనంతరం అధికారులతో మాట్లాడి మండలంలోని భూ సమస్యలపై ఆరా తీశారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్,ఉప తహసీల్దార్ మహెందర్‌గౌడ్,ఆర్ఐ చంద్రశేఖర్ ఉన్నారు.

## పుణేలో ఘోర రోడ్డు ప్రమాదం: ఐదుగురు మృతి

**నారాయణఖేడ్, జూలై 3 ప్రభాతవార్త:** మహారాష్ట్రాలో పుణె సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంతోపాటు ఆయా గ్రామాలకు చెందిన యువకులు ఆరుగురు మృతి చెందరు. వీరు దాదాపుగా 20 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయస్సు గలవారే ఉన్నారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మహబూబ్ ఖురేషి, రఫీక్ ఖురేషి, ఫీరోజ్ ఖురేషి, కంగ్టి గ్రామానికి చెందిన ఫీరోజ్ ఖురేసీ, వెంకటాపూర్‌కు చెందిన సయ్యద్ అమర్, సిర్గాపూర్ గ్రామానికి చెందిన మజీద్‌పటేల్, రాజస్థాన్‌లోని అజ్మేర్ దర్గాకు దైవదర్శనం కోసం వెళ్లారు. దైవ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఫునే సమీపంలో వీరి కారు టైరు పేలడంతో అదుపు తప్పి కల్వర్టును ఢీకొంది. ప్రమాదంలోమహబూబ్, రఫీక్, ఫిరోజ్, మజీద్‌పటేల్, ఫిరోజ్ ఖురేషి, కంగ్టి అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ సయ్యద్ అమర్ పుణే ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందాడు.

**శోక సముద్రంలో ఖేడ్ పట్టణం:** పూణేలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బంధువులు శోక సముద్రంతో నిండిపోయింది.బుధవారం వీరి స్వగ్రామాలైన నారాయణ ఖేడ్ పట్టణంతో పాటు కంగ్టి, సిర్గాపూర్ గ్రామాలకు వీరిని తీసుకోచ్చారు. వీరి అంత్యక్రియలు వారి వారి గ్రామాల్లో జరిగాయి. నారాయణఖేడ్‌తో పాటు వారి వారి గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి.

**కుటుంబ సభ్యులను పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి**

పునేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలుసుకుని డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి,పీసీసీ సభ్యులు కె. శ్రీనివాస్, యువనేత సాగర్ శెట్కార్ నారాయణఖేడ్‌లో వీరి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం



**చౌడాపూర్ జూలై3,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మక్తవెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన లోకో పైలెట్ ముడావత్ వినోద్ కుమార్ నాయక్ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని వారి తల్లి లచ్చి బాయితో కలిసి ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.కాంపౌండ్ వాల్ చుట్టు గ్రిల్స్ ఏర్పాటుకు ఉపయోగిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి రాందాస్ నాయక్,సీనియర్ నాయకులు జరుప్లా రాములు,చిలుకల శంకర్,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పాత్లవత్ రెడ్యా నాయక్ ,కొర్ర రామచందర్, ప్రకాష్, సంతోష్,బాలరాజ్,కేతావత్ శంకర్,రవి కుమార్,నార్య గ్రామస్తులు,పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిములుగౌడ్**

**బొంరాస్‌పేట్, జులై3,ప్రభాతవార్త :** కొడంగల్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి బొంరాస్‌పేట్ మండలం మహంతీపూర్ గ్రామానికి మంజూరైన నూతన బ్రిడ్జి,బిటీ రోడ్డును ప్రారంభించడం జరుగుతుందని మండల అధ్యక్షులు నర్సిములు గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురువారం ఉదయం 10గంటలకు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి మహంతీపూర్ గ్రామానికి జానకంపల్లి నుండి దేవనూర్ వరకు బిటీ రోడ్డు,బ్రిడ్జి పనులకు 23కోట్ల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందని అయన వాటి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.అనంతరం కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని జానకంపల్లి క్రాస్‌రోడ్డు దగ్గర నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళాలు, యువజన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

**బొంరాస్‌పేట్, జులై3,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తుంకిమెట్లలో శ్రీశ్రీశ్రీ సద్గురు రామ బ్రహ్మానందస్వామీ భక్తమండలి స్వచ్ఛంద సంస్థ వారు గీత జ్ఞాన గురు భక్తమండలి అధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం భద్రయ్య,గీతజ్ఞాన గురు భక్తమండలి, సభ్యులు, ఉపాధ్యాయులు,సిఆర్‌పి సోమ్లనాయక్,పాఠశాల చైర్మన్ రాములమ్మ తదితరులు పాల్గోన్నారు.

### ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది : మాజీ మంత్రి మల్లారెడ్డి



పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు కైలాసంను సన్మానిస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి, తదితరులు

**బోడుప్పల్, జులై 3 (ప్రభాతవార్త) :** ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో ఉన్నతమైనదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడిపల్లిలోని సుధర్మ క్లబ్ హౌజ్‌లో బుధవారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు న గ్రహీత ప్రధానోపాధ్యాయుడు జంగిటి కైలాసం ఉద్యోగ విరమణ, అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, ఘట్‌కేసర్ మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, బిఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, టియుటిఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

**ఆమనగల్లు, జూలై02, ప్రభాతవార్త:** రైతు భరోసా పథకం అమలుపై ప్రజల నుండి అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు గురువారం ఆమనగల్లు పట్టణంలోని రైతువేదిక భవనంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించే అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డీసీఓ ధాత్రిదేవి, మేడ్చల్ డీఆర్ఏఓ నాగలింగం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఆయన వివరించారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంప వెంకటేశ్ ప్రజాభిప్రాయ సేకరణ వివరాలను వెల్లడించారు. రైతులు, ప్రజలు, హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని వెంకటేశ్‌గుప్త కోరారు. రైతు భరోసా పథకం నిర్వహణపై ప్రజలు ఇచ్చే సూచనలు, సలహాలను పీఏసీఎస్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, సీఈఓ దేవేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ జోగు వీరయ్య తదితరులు ఉన్నారు.

## పోలీస్ అధికారులకు సన్మానం

**ఆమనగల్లు, జూలై02, ప్రభాతవార్త:** ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌కు చెందిన పలువురు పోలీసులకు కేఎన్ఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఘన సన్మానం లభించింది. స్టేషన్‌కు కొత్తగా విచ్చేసిన ఎస్సై శ్రీనివాసులు, ఇదే స్టేషన్ నుండి బదిలీపై వెళుతున్న శివకుమార్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్‌బాబా ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసులకు స్వాగత సత్కారం చేయగా, కానిస్టేబుల్ శివకుమార్ అందించిన సేవలను కొనియాడుతూ సత్కారించారు. కార్యక్రమంలో విజయ్‌రాథోడ్, కండె భాస్కర్, శ్రీనునాయక్, అంబులెన్సు శ్రీను, మహేశ్, తదితరులు ఉన్నారు.

## డిసిపిని కలిసిన కొండ పరమేష్ గౌడ్



**శంషాబాద్ జూలై3,ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ డిసిపిగా నియమితులైన రాజేష్‌ను శంషాబాద్ మున్సిపల్ బిజెపి నాయకుడు కొండా పరమేష్ గౌడ్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డిసిపిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌ను పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజెపి సినియర్ నాయకులు దొడ్డే పెంటయ్య, దామోదర్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# ఐదేళ్ల పదవీకాలంలో పలు అభివృద్ధి పనులు చేశా : జడ్పీ చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 3, ప్రభాతవార్త:** తన అయిదేండ్ల పదవీకాలంలో జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ లక్ష్మీనర్సింహా కాలనీలో రెండున్నర లక్షల నిధులతో అంగన్‌వాడీ సెంటర్‌కు ప్రహారీగోడ నిర్మాణానికి జడ్పీ చైర్మన్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. తన పదవీకాలం ముగియనుండటంతో బుధవారం పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అంతకు ముందు మండలంలోని ప్రతాప సింగారంలో దాదాపు రెండున్నర లక్షల నిధులతో భూగర్భడ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి, ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, వైస్ఎంపీపీ కర్రె జంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అన్నోజిగూడలో జరిగిన అభివృద్ధి కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానవత్ రెడ్యానాయక్, స్థానిక కౌన్సిలర్లు నల్లవెల్లిలక్ష్మీశేఖర్ ముదిరాజ్, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్‌రావు, గొంగళ్ల మహేశ్ కురుమ, నర్రి ధనలక్ష్మీకాశయ్య, ఎస్. సుధాలక్ష్మీ, ఆకిటిశైలజ, కో ఆప్షన్ సభ్యుడు దాసరి శంకర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్, మున్సిపల్ నాయకులు అబ్బవతి నర్సింహా, బి. జగన్‌మోహన్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, అబ్బవతి నర్సింహా, కొంతం శంకర్ రెడ్డి, కొంతం అంజిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, గణేశ్, బస్వరాజ్ గౌడ్, ఎన్. మురళి, సంతోశ్‌నాయక్ పాల్గొన్నారు.



అన్నోజిగూడలో అంగన్‌వాడీ సెంటర్‌కు ప్రహారీగోడ నిర్మాణానికి భూమిపూజ చేసిన జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

# పార్టీలకతీతంగా మండలాన్ని అభివృద్ధి చేశాం

**-ఎంపిపి కమ్లి మొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్**

**కడ్తాల్, జులై 03 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల సేవలు మరువలేనివని కడ్తాల్ మండల ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కమ్లిమొత్యనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ద్వారా ఎన్నుకోబడిన స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించామని అన్నారు. పదవికాలం ముగుస్తున్న ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజాసేవలో ఉంటూ ప్రజల నుండి గుర్తింపు పొందాలని సూచించారు. ఎంపిపి కమ్లిమొత్యనాయక్, మండల ఎంపిటిసి సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. తమ ఐదేళ్ల పదవికాలంలో మండల గ్రామాల అభివృద్ధి పనులపై సభ్యులు నెమరువేసుకున్నారు. అనంతరం ఎంపిడిఓ సుజాత, మండల అధికారులు ఎంపిపి కమ్లి మొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్, కో ఆప్షన్, ఎంపిటిసి సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్, కో ఆప్షన్, ఎంపిటిసి సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఎంపిడిఓ సుజాత, తహసిల్దార్ ముంతాజ్‌బేగం, సిఐ శివప్రసాద్, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఉమాపతి బుగ్గయ్య గౌడ్,లచ్చిరామ్ నాయక్, బొప్పిడి గోపాల్, అద్దాల రాములుగౌడ్, ప్రియా రమే ష్, బండి మంజుల చంద్రమౌళి, నిర్మల కాశినాథ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జాం గీర్‌బాబా, మండల వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసి సభ్యుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు

# ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి : ఎస్పీ నారాయణరెడ్డి



ధారూర్ పోలీసు స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**ధారూర్ ,జూలై 3,ప్రభాతవార్త;** ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నాడు ధారూర్ పోలీస్ స్టేషన్‌కు డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి,తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసుస్టేషన్ పరిసరాలు స్టేషన్‌లోని సిబ్బంది, వివరాలు, రికార్డులు నిర్వహణ స్టేషన్ కేసుల స్థితి గతులు పోలీసు స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు శాంతి భద్రతలు సంఘ వ్యతిరేక కార్యకలపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ. పోలీసు స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేట్‌ను మరింత తగ్గించెందుకు కృషి చేయాలన్నారు. కేసులను త్వరిత గతిన పూర్తిచేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పని చేయాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో కోత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమతంగా ఉండాలని అని సిబ్బందికి తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు సమస్యలపై పిర్యాదు చేయడానికి వస్తే వారికి సహకరించి పిర్యాదులు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కోత్త చట్టలు అమలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని అయన పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో సిఐ రామక్రిష్ణ, ఎస్సై వేణుగోపాల్‌గౌడ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు,

## మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టి కృషి చేయాలి : ఇంచార్జి జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్‌కుమార్

**వికారాబాద్,జులై 03, ప్రభాతవార్త:** మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేయాలనీ, గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని, అన్ని శాఖల సమిష్టి కృషితోనే మత్తు పదార్థాలను జిల్లాలో సమూలంగా నిర్మూలించాలని ఇంచార్జి జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్‌కుమార్ అన్నారు.బుధవారము జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలలో ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, రెవె న్యూ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పంట సాగు, రవాణా పై తీసుకోవలసిన నిర్ణయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్లాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల యందు యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్ధాలపై అవగాహనను కల్పించాలని తెలిపారు. ప్రతి యాంటీ డ్రగ్ కమిటీల యందు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఐదుగురికి తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల హాస్టళ్లల్లో ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాజంలో, విద్యా సంస్థల నందు, మత్తు పదార్థాలపై ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామాలను గంజాయి విక్రయదారుల ఆశలో పడి రైతులు గంజాయిని పండించినట్లయితే ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధి చేకూరదని, బాద్యులపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయదారులు ప్రయాణిస్తున్నట్లు, వికారాబాద్ జిల్లా లో గంజాయిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం అందుకుని, వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకుంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి రైతులకు చైతన్య పరిచడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్యల పై పరిశీలిస్తూ ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిప్యూటి డీఎంహెచ్ఓ జీవరాజ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు టౌన్ జూలై3,ప్రభాతవార్త :** ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరు అంబేద్కర్ భవన్‌లో ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు 30 రోజుల పాటు ఉచిత కుట్టు శిక్షణ అందించారు.శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సీ మహిళలకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న,కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,ఎస్సి కార్పొరేషన్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లల్లో పార్టీలకతీతంగా అభివృద్ధి చేశాం....

**షాబాద్, జూలై 3, ప్రభాతవార్త :** ఐదు సంవత్సరాలు షాబాద్ మండలాన్ని అందరి సహకారంతో పార్టీలకతీతంగా అభివృద్ధి చేశామని ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశామన్నారు. మరోసారి ప్రజలు అవకాశమిస్తే మరింత సేవ చేస్తామన్నారు. ప్రజలకు తాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా అధికారులు కృషి చేయాలన్నారు. చివరి సమావేశం కావడంతో ఎంపీటీసీలను ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి సన్మానించారు. అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ఉండాలన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జడల లక్ష్మీరాజేందర్‌గౌడ్, ఎంపీడీఓ అపర్ణ, కోఆప్షన్ మెంబర్ చాంద్‌పాషా, డిప్యూటి తహసీల్దార్ మధు, ఏవో వెంకటేశం, ఎంఈవో శంకర్‌రాథోడ్, వైద్యాధికారులు వరలక్ష్మి, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈలు శ్రీదివ్య, నరేందర్, శారధ, ఏపీవో వీరాసింగ్, ఏపీఎం నర్సింలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, సృజన, పారిజాతం, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో మహిళ అదృశ్యం

**ఘట్‌కేసర్, జూలై 3, ప్రభాతవార్త:** ఇంటి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ ద్వారకానగర్‌కు చెందిన ప్లంబర్ షైక్ మహబూబ్ (25)కు నజియాబేగం (22) అనే మహిళతో ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. మహబూబ్ ప్లంబర్ పని మీద ఉదయం 9 గంటలకు వెళ్లి సాయంత్రం 6 గంటలకు వస్తుండగా అతని భార్య నజియాబేగం ఇంట్లో ఒక్కతే ఉంటుంది. సోమవారం ఉదయం మహబూబ్ పనికి వెళ్లి సాయంత్రం వచ్చి చూడగా అతని భార్య నజియాబేగం కనిపించలేదు. దీంతో విచారణ చేయగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ఇంటి పక్కన ఉండే నహద్ బేగంతో ఫోన్‌లో మాట్లాడిందని తెలిపారు. నజియాబేగం కోసం మహబూబ్ అంతటా వెతికినా ఆమె ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగైన నజియాబేగం 5.5 అడుగుల ఎత్తు ఉంటుందని, తెలుపు వర్ణం ఉంటుందని ఎరువురంగు డ్రెస్ ధరించి ఉందని ఈమేరకు ఎస్ఐ రాముసాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారని సీఐ సైదులు పేర్కొన్నారు.

## డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు లక్కీడ్రా స్కీం

**షాద్‌నగర్, జూలై 3, (ప్రభాతవార్త) :** డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు లక్కీ డ్రా స్కీం ఏర్పాటు చేస్తున్నామని బుధవారం టీజీఎస్ ఆర్టీసీ షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉష ఒక ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ - హైదరాబాద్, హైదరాబాద్ - కర్నూల్ వెళ్లే మార్గాల్లో ఆర్టీసీ డిలాక్స్ బస్సులో ప్రయాణించే మహిళలకు ప్రత్యేకంగా లక్కీ డ్రా బాక్స్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రయాణం చేసిన మహిళలు తమ టికెట్ వెనుక వైపు తమ పేరు, సెల్ నెంబర్ వ్రాసి డ్రైవర్ వెనుక బాగంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్‌లో వేయాలని సూచించారు. అనంతరం వాటిని ప్రతి 15 రోజులకు ఓ సారి తీసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 1 నుంచి సెప్టెంబర్ 30వ తేది వరకు లక్కీ డ్రా బాక్స్ ఉంటుందని ఈ అవకాశాన్ని మహిళ ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో నడవాలి

**కొత్తూర్, జూలై 3, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలో గల మల్లాపూర్ తాండలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎన్ఆర్‌జీఎస్ నిధులతో మంజూరైన రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవనంను ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ, మండల స్థాయి అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామస్థులకు సుపరిపాలన అందించేందుకు గ్రామపంచాయతీలు దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు అంబటి ప్రభాకర్, రవినాయక్, మాజీ ఉపసర్పంచ్ దయానంద్‌గుప్తా, దశరథ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరి శ్రీనివాస్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, కర్రోళ్ల సురేందర్, గోవిందనాయక్, బోకుల రాజు, శ్రీరాములు, మల్లేష్, ప్రత్యేకాధికారి రవీందర్‌రెడ్డి, మండల అధికారులు తదితరులు ఉన్నారు.

## బాలుడిని చితకబాదిన వ్యక్తి అరెస్టు

**షాబాద్, జూలై 3, ప్రభాతవార్త :** గత పది రోజుల క్రితం మండల పరిధిలోని కేసారం గ్రామంలో 7వ తరగతి చదువుతున్న దళిత విద్యార్థి యాదగిరిపై అదే గ్రామానికి చెందిన మధుసూధన్‌రెడ్డి తాడుతో కట్టి దాడి చేసిన ఘటనలో బుధవారం మధుసూదన్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్‌ప్కర్ కాంతారెడ్డి తెలిపారు.

## ధర్మానాయక్‌కు నివాళులర్పించిన జడ్పీటిసి

**కడ్తాల్,జులై 03 ప్రభాతవార్త :** మండలంలోని గాన్గుమార్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు చెంది నేనావత్ ధర్మానాయక్ రాత్రి అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది. స్థానిక నాయకుల నుండి విషయం తెలుసుకున్న మండల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ ధర్మానాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కల్పించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తండాలో పెద్ద మనిషిగా అనేక కార్యక్రమాలలో పాలు పంచుకుని తండా బాగోగుల గురించి తాపత్రేయ ధర్మానాయక్ లేరు అనే బాధ కలచివేస్తుందని తెలిపారు. వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నుండి రూ. 5 వేల తక్షణ ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ శారదాపాండు, నాయకులు లక్పతి శ్రీను, రాజు, చందర్, హరి నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

**చేవెళ్ల, జులై 3 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతుభరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. జిల్లా వ్యవసాయ అధికారిణి గీతారెడ్డి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎక్కువ భూమి ఉన్న రైతులు, ప్రభుత్వం భూములు, ఇంటి స్థలాలు, గుట్టలకు రైతుభరోసా ఇవ్వాల్సిన అవసరం లేదని రైతులు తెలిపారు. 10 ఎకరాల్లో సాగుచేసిన చేయకున్న పది ఎకరాల రైతులకు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. మరి కొందరు రైతులు 5 ఎకరాల రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, వాటితోపాటు సబ్సిడీ పై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ ఇవ్వాలని రైతులు తమ అభిప్రాయాను వివరించారని ఆమె వెల్లడించారు. అలాగే కౌలు రైతులకు అమలు చేయాలని,పంటలకు, గింజలకు ధర కల్పించాలని కోరారు. పూర్తి నివేధికను ప్రభుత్వానికి అందజేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, ఏడిఏ రమాదేవి,వ్యవసాయ మండల అధికారి తులసి,ఎంపిటిసిలు వసంతం, రాములు, డైరెక్టర్లు పాటి దామోదర్ రెడ్డి, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి,బందారు సువర్ణ, లక్ష్మమ్మ, అంజిరెడ్డి,నర్సింలు, రాములు, శ్యామలయ్య, సీఈవో వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రభాకర్**

**చేవెళ్ల, జులై 3 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ పి.ప్రభాకర్‌లు అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ 2 కేంద్రంలో సామూహిక అన్నప్రాసన

**మొయినాబాద్, జులై 3, ప్రభాతవార్త :** హిమాయత్‌నగర్ అంగన్‌వాడీ 2, కేంద్రంలో సామూహిక అన్నప్రాసన కార్యాక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్‌వాడీ టిచర్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అన్నప్రాసన కార్యాక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రిన్సిపాల్ అంజనేయులు, ప్రైమరిస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత, ముఖ్య అతిదులుగా హాజరయ్యారు, ఈ కార్యాక్రమానికి పిల్లల తల్లులు పెద్దఎత్తున కార్యాక్రమానికి హాజరయ్యారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అంజనేయులు మాట్లాడుతూ చిన్నపల్లలను ఎప్పటికప్పుడు తల్లి,దండ్రులు పిల్లలను ఏమారోదని, వారికి చిన్న వయుస్సులోనే మంచి పోష్టిక ఆహరం అలవాటు చేయాలని, తద్వార వారు పెరుగుతుంటే మంచి ఆరోగ్యం వారికి లభిస్తుందన్నారు, ఈకార్యక్రమంలో టిచర్స్ స్వప్న, సునీత, ఏఎన్‌మ్, సునిత, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీటిచర్‌లు, పిల్లల తల్లులు తదితరులు పాల్గోన్నారు,

## శెట్టిపల్లి వేముల చెరువు అభివృద్ధికి పాటుపడండి

**-ఎమ్మెల్యేకు ఎగిరిశెట్టి వినతి**



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎగిరిశెట్టి సత్యం

**ఆమనగల్లు, జూలై02, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామ వేముల చెరువును అభివృద్ధి పరచాలని గ్రామ తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. చెరువు అభివృద్ధితో పాటు కట్టపై రహదారి అభివృద్ధి పరిచి చెరువును సుందరంగా తీర్చిద్దాలని కోరారు. బుధవారం ఎగిరిశెట్టి సత్యం ఆధ్వర్యంలో పలువురులు కసిరెడ్డిని కలిసి నగరంలోని ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈమేరకు సత్యం మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని, వివిధ ప్రాంతాల నుండి గ్రామానికి అనుసంధానంగా రహదారులను అభివృద్ధి పరచాలని కోరినట్లు ఆయన వివరించారు. వీరన్న చెరువు చెక్ డ్యాం కట్ట కాలువ మంజూరు, వేముల చెరువు మీదుగా ఉన్న రోడ్డు శెట్టిపల్లి, ఫిరోజ్‌నగర్, నాగిళ్ళ మీదుగా నాగార్జున సాగర్ హైవే రహదారిని అభివృద్ధి పరచాలన్నారు. అంతేకాకుండా శెట్టిపల్లి, గౌరారం, ముద్విన్ గ్రామాల నుండి వెళ్ళే హైదరాబాద్ రహదారి మరమ్మతులు, అభివృద్ధి పరిచేలాని కృషి చేయాలని కోరారు. సర్పంచ్ పదవికాలంలో సొంత నిధులతో వేముల చెరువు కట్టమీదుగా విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రాజధానికి, ప్రధాన సాగర్ హైవేకు సమీపంలో శెట్టిపల్లి గ్రామం ఉన్నా సరైన రహదారులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపి శెట్టిపల్లి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన మేడ్చల్ నేతలు



ఎర్రవల్లి ఫాం హౌజ్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన మేడ్చల్ నేతలు

**మేడ్చల్, జులై 3. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల నేతలు మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపిపి, ఎంపిటిసిలు తమ పదవి కాలం ముగిసినందున బుధవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌజ్‌కు వెళ్లి ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, ఎంపిటిసిలు అంకిత రవి, కో ఆప్షన్ సభ్యురాలు రుక్సాన, సింగిల్ విండో చైర్మన్ సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, గీతా భాగ్యరెడ్డి, లక్ష్మీ సంజీవ, నాయకులు భాస్కర్ యాదవ్, రమాదేవి, యూనిస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**మొయినాబాద్, జులై.03, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో మిగిలి ఉన్నటువంటి అండర్‌డ్రైనేజ్ పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతులమీదుగా బుదవారం నాడు ప్రారంభించారు, ఎంపీటిసి నిధులతో గతంలో మిగిలిన పనులను బుదవారం ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిధిగా హాజరయి ఆయన చేతులమీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసి నిధులతో గ్రామాభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, అండర్‌డ్రైనేజ్ ద్వార మురుగు నీరు ఇండ్లమధ్యనుండి, రోడ్డుపై నిల్వకుండా, ప్రజలు ఎలాంటి అనారోగ్యభారిన పడకుండా ఉంటారని తెలిపారు, గ్రామ ఎంపీటీసి నిధులతో గ్రామంలోని గడ్డం శంకరయ్య ఇంటి నుండి రాజు ఇంటి వరకు, అంబేద్కర్ కాలనీలో వాటర్ ట్యాంక్ నుండి ఎర్రబుచ్చయ్య ఇంటి వరకు, రైస్‌మిల్ నుండి శ్రీనివాస కాలనీ వరకు కొత్తగా అంర్‌డ్రైనేజ్ పనులు ప్రారంభించారు, అదేవిధంగా త్రాగునీటికి సంబంధించి మిషన్ భగిరథ పైప్‌లైన్ రైస్‌మిల్ నుండి శ్రీనివాస కాలనివరకు చేయిస్తున్నామన్నారు, రెడ్డిపల్లి చౌరస్తా నుండి గోవింద్ శ్రీనివస్ రెడ్డి ఇంటి వరకు మిషన్ మిషన్ భగికథ పనులను ఎంపీటిసి నిధులతో చేయించడం జరిగిందన్నారు, ఈ కార్యాక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, రెడ్డిపల్లి ఎంపీటీసి మోర్ర శ్రీనివాస్, చిన్నమంగళారం ఎంపీటిసి భట్టు మల్లేష్, నక్షత్రం జేవంత్, ఎంపీడివో సంధ్య, కార్యదర్శి రంజిత్, పాల్గోన్నారు.